

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 258 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 14, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


కాలనీలను ముంచేస్తున్న కుండపోత వర్షం

మహానగరం మళ్లీ మునిగింది

హైదరాబాద్ రోడ్లన్నీ నీటి వరదలతో అల్లాడుతున్నాయి

కరీంనగర్ రోడ్లన్నీ కుండపోత వరదల్లా పారుతున్నాయి

వర్షపాతం నష్టాన్ని అంచనా వేయలేని ప్రభుత్వం

నీట మునిగిన ప్రాంతాలకు తక్షణ సహాయక చర్యలు కరువు

హైదరాబాదును రెప్పపాటులో ఆదుకుంటున్న హైడ్రా

మున్సిపల్ రెవెన్యూ అధికారుల జాడ ఎక్కడ

ప్రజా ప్రతినిధుల సహాయక చర్యలు పత్తాకు లేవు

బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో బ్రతుకుతున్న సామాన్య ప్రజలు

ఎక్కడికక్కడే దిగ్బంధించబడిన వర్షపు నీరు

డాక్టర్ బరిగెల శివ



# వర్ష బీభత్సం

## వరద నీరు



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

కుండపోత వర్షానికి తెలంగాణ రాష్ట్రం అతలాకతలమైపోతుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణ సహాయక చర్యలో భాగంగా ప్రజాప్రతినిధులు ముంపు ప్రాంతాలను నీట మునిగిన ప్రాంతాలను వర్షపు బారిన నష్టం వాటిల్లిన ప్రాంతాలను ఆదుకోవాల్సిన పరిస్థితి పోయి అంతంత మాత్రం సేవలతో ప్రజలను బయటకు రావద్దు అంటూ అప్రమత్తంగా ఉండండి ఉచిత సూచనలు చేస్తున్నారన్నారు.రాజకీయ భేషాజలకు పోకుండా ప్రభుత్వ పక్షం నాయకులు ప్రతిపక్షం నాయకులు ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీలకు అతీతంగా ప్రజలను ఆదుకొని సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ఒక భాగం రాజకీయ స్వార్థంతో రగిలిపోతూ మరొక భాగం ప్రభుత్వ పక్షాన ప్రజలకు అండగా నిలుస్తున్నప్పటికిని కుండపోత వర్షంతో ఎడతెరిపి వర్షంతో ఏం చేయాలో తోచక దిక్కుతోచని పరిస్థితుల్లో కొంతమేర సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా మునుపెన్నడూ లేని విధంగా నీట మునిగిన రోడ్లన్నిటిని వరద బారిన పడిన కాలనీలను అన్నిటిని ఎక్కడికి అక్కడ నిలిచిపోయిన నీటిని అన్నిటిని గంటల వ్యవధిలో బయటకు పంపించి రోడ్లను ముంపు ప్రాంతాలను వర్షపు నీరు నిలవకుండా తగిన రీతిలో సహాయక చర్యలు చేపడుతూ ఆదుకున్నరన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీభత్సమైన వర్షం ప్రజలను పలు ప్రాంతాలను నీట ముంచేసి అతలాకుతలం చేస్తుంటే స్థానిక

- మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి

అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

2



## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

### ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

### డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

**హైదరాబాద్, ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామా నికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్ర మార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నిం చారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.



## ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు ప్రమాణాలు పాటించాలి

### ఆయా కంపెనీలపై పీసీబీ అధికారులు తరచూ నిఘా ఉంచాలి

### ప్రజల ఆరోగ్యంపై ఉదాశీనత వద్దు

### పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం

5



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వర్ష బీభత్సం వరద నీరు

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మంత్రులు ప్రతిపక్ష ముఖ్య నేతలు రాజకీయాలు ఆడుతున్నారు తప్ప ప్రజలకు అండగా నిలువలేకపోతున్నారన్నారు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్య అధికారులతో తక్షణ సహాయక చర్యల్లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తూ హైడ్రా లాంటి సంస్థను ఉన్నత స్థాయిలో వాడకంలోనికి దింపి ప్రజలను ఆదుకుంటూ ముంపు ప్రాంతాలను నీట మునిగిన ప్రాంతాలను తక్షణంగా ఆదుకుంటున్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో వర్షపు ప్రభావం అన్ని జిల్లాలను ఎక్కడికక్కడే ముంచి వేసిందన్నారు.వరంగల్ మహానగరం మళ్లీ నీట మునిగిందని తీవ్రంగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని డివిజన్లలో డ్రైనేజీ వ్యవస్థ బాగుపడిందని భావిస్తున్న తరుణంలో వామ్మో వరంగల్ మళ్ళీ మునిగిందని ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఇండ్లలోని ఉపరితల ప్రాంతంలో తలవాల్చుకుంటున్నారన్నారు. వాతావరణ శాఖ బీకర వర్షాలను గుర్తిస్తూ ముందస్తుగా సమాచారం ఇస్తున్నప్పటికిని వర్షాపాతాన్ని తక్కువగా అంచనా వేస్తున్న నాయకులు ఘోరంగా విఫలమవుతున్నారన్నారు. మున్సిపల్ రెవెన్యూ అధికారులు మచ్చుకు కానరాకుండా పోవడంతో నీట మునిగిన కాలనీలన్నీ వేదనపడుతూ కనీస సౌకర్యాలు అందక కంటతడి పెట్టుకుంటున్నారన్నారు.కొంతమంది ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు రాజకీయ నాయకులు నిండు వర్షంలో నిటారుగా పారుతున్న వరద బీభత్సంలో ప్రజల మధ్యలో వెళ్లి ప్రజలకు అండగా నిలుస్తూ తక్షణ సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వ అధికారులను పిలిపిస్తూ సహాయక చర్యలు చేపడుతుండడం ముంపు ప్రాంతాల ప్రజలకు కాస్తంత ఊరట లభిస్తుందన్నారు. వర్షపాతం ప్రభావం పలు ప్రాంతాలను తీవ్రంగా నష్టం చేయడమే కాకుండా విష జ్వరాల బారిన పడవేస్తూ ప్రజల ఆరోగ్యాలను సైతం పూర్తిగా దెబ్బతిస్తుందన్నారు. గతంలోని లోతట్టు ప్రాంతాలన్నీ ప్రతి జిల్లాలో అక్రమ నిర్మాణాలతో నిండిపోయి కుండపోత వర్షం నీరు ఎక్కడ ఆగాలో తెలియక డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేకపోవడంతో రోడ్లపైన వరదలు వరదలుగా పారుతూ రోడ్లన్నింటిని ధ్వంసం చేస్తున్నాయన్నారు.గతంలో వర్ష ప్రభావం కనీసం 30 రోజులపాటు ప్రజలను తీవ్రమైన అస్తవ్యస్తాలకు గురి చేసేవన్నారు. నేటి వర్షపాతం రైతులను తీవ్రంగా నష్టం చేస్తూ ప్రజలను అరిగోసపెడుతూ లెక్కలేనన్ని ప్రాంతాలను లెక్కకు మించిన నాశనం చేస్తుందన్నారు.ప్రజలను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత రాజకీయ నాయకులకు కలగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.రాజకీయాలు ఎప్పుడైనా కొనసాగేవే గాని ఇలాంటి కష్ట సమయంలో ప్రజల తరఫున నిజాయితీగా నిలబడిన రాజకీయ నాయకుడే ప్రజల మనిషిగా పేరు పొందే ఆస్కారం ఉందన్నారు.ఎంతటి వర్షపాత మైనా నష్టం వాటిల్లేదు మాత్రం కేవలం పేద ప్రజలకేనన్నారు.దానికి తోడు తెలంగాణ రాష్ట్రంలో చెరువులన్నీ పతాకస్థాయిలో కబ్జాలు చేయబడగా వర్షపు నీరు చెరువులో నిలవడానికి ఆస్కారం లేకుండా గ్రామాలను మండలాలను పట్టణాలను జిల్లాలను చుట్టివేస్తూ ఆగమాగం చేస్తుందన్నారు.చెరువులను కబ్జాలు చేసి కాజేసిన నాయకులు మాత్రం కోట్లకు పరిగెడుతూ లక్షణమైన బంగ్లాలలో విలాసవంతమైన బంగ్లాలలో జీవిస్తూ కోట్లకు కోట్లు ఆస్తులు సంపాదించుకొని ఆనందంగా జీవిస్తుంటే తలవాల్చుకొనుటకు చోటు లేని పేద ప్రజలు పూరి గుడిసెల్లో జీవిస్తూ ఇలాంటి బీభత్సమైన వర్షాలు పడినప్పుడల్లా ప్రాంతాలకు ప్రాంతాలు కాలనీలకు కాలనీలే ఎక్కడికక్కడ కొట్టుకుపోతూ ప్రజల జీవన విధానాన్ని చిందరవందర చేసుకుంటున్నారన్నారు. ప్రజలకు నిత్యవసరాలను ఆహారపదార్థాలను సకాలంలో అందించకపోవడమే కాకుండా వర్షం బారి నుండి రక్షించడానికి కావాల్సిన సహాయక చర్యలను సకాలంలో అందించబడకుండా ఆలస్యం చేస్తుండడంతో పెనుబారమైన వర్షపాతంతో పాటు నిత్యవసరాల లోటు స్పష్టంగా ఏర్పడుతూ ప్రజల బాధలను ఎవరికి చెప్పుకోవాలో ఎటూ తోచక వర్షపు నీటితో మునిగిన పూరి గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అత్యధికంగా నష్టపోయిన ప్రాంతాలను అధిక వర్షంతో శిథిలమైన పూరిగుడిశ వాసులను సంపూర్ణంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.రాజకీయ నాయకులు స్వతహాగా ప్రజలకు అండగా నిలిచి వాళ్ల వాళ్ల ఉదారతను చాటుకోవాలన్నారు.ముఖ్యంగా ఆహారం అందలేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు కావలసిన ఆహార పదార్థాలను అందిస్తూ సహాయపడాలన్నారు.72 గంటల పాటు రాష్ట్రమంతా వర్ష ప్రభావం ఉంటుండగా ప్రజలు స్వీయ రక్షణలో భాగంగా బయటకు రావద్దని తక్షణ సహాయక చర్యల్లో భాగంగా ముంపు ప్రాంతాలను వదిలి సురక్షితమైన ప్రాంతాల్లో తలవాల్చుకోవాలని సూచించారు.ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు ప్రజలను ముంపు ప్రాంతాల బారి నుండి రక్షిస్తూ సురక్షితమైన ప్రాంతంలో తలవాల్చుకొనుటకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సహాయపడాలన్నారు.ప్రతి ఎమ్మెల్యే మినిస్టర్ ప్రభుత్వ ఉన్నత అధికారులు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సహాయపడాలన్నారు.హైడ్రా సిబ్బంది చూపిస్తున్న చొరవ ప్రతి శాసనసభ్యుడు చూపించాలని కోరారు.ప్రజల ఇబ్బందులు పట్టించుకోకపోతే రాజకీయ నాయకులకు విలువలు ఉండవన్నారు.నియోజకవర్గాల వారీగా ముంపు ప్రాంతాలపై యుద్ధ ప్రాతిపదికన సేవలు చేయాలని పిలుపునిస్తూ రాజకీయ నాయకులు అధికారులు మాత్రమే కాకుండా ఆర్థికంగా స్థిరపడ్డ ప్రతి ఒక్కరు కుల మత బేధ వర్గం ఏమీ లేకుండా ప్రజలకు సహాయపడాలని సూచించారు.ముంపు ప్రాంతాల్లో నిలిచిపోయిన వర్షపు నీరును బయటకు తొలగించుటకు ప్రభుత్వ అధికార సిబ్బంది పూర్తిగా సహాయపడాలని కోరారు.ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలను ఇండ్లు కోల్పోయిన కుటుంబాలను పూరి గుడిసెలు కోల్పోయిన కుటుంబాలను ప్రాణ నష్టం వాటిల్లిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల శాసనసభ్యులు నాయకులు ఆర్థికంగా సహాయపడుతూ వాళ్ళ నివాసాలను పునర్నిర్మించుకోవడం కోసం ఉన్నఫలంగా సహాయపడాలని దానివల్ల రాజకీయ నాయకుల విశ్వాసం బలపడుతుందన్నారు.కష్టకాలంలో ప్రజలకు చేసిన మేలు కలకాలం నిలిచిపోతుందని ఆ దిశగా రాజకీయ నాయకులు ముందుకు వచ్చి ముమ్మారంగా సేవలు అందించాలని కోరినారు.

# సాహసవంతుని సంకల్పం

**చిరకాలపు ఉద్యమాల నేపథ్యం**
**వికలాంగులకు సమీప బంధువు కష్టకాలంలో అండగా నిలిచే మనస్తత్వం**
**అణగారిన వర్గాలకు ఆణిముత్యం**
**ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ ఎన్నికల్లో ఆరుసార్లు ఘనవిజయం**
**ఉద్యమ వ్యూహరచనలను నిర్మించడంలో మేటిదిట్ట**
**ప్రజా ఉద్యమాలను రాజకీయ నిర్మాణాలను ఉన్నత స్థాయిలో అంచనా వేయగలరు**
**పవర్ఫుల్ నాయకత్వానికి పర్సనల్ జ్ఞానవంతులు**
**చిన్న స్థాయి కుటుంబంలో జన్మించిఉన్నత స్థాయి వర్గీయులను శాసిస్తున్నారు**
**చిన్న ఉద్యోగుల కష్టాల్లో చిరునవ్వును నింపే కార్మికుల నేత**
**విద్యాస్ఫూర్తి ఉద్యమ స్ఫూర్తి ఉద్యోగస్ఫూర్తి రాజకీయాలను శాసించేస్తాయి**
**అన్న ఆయనకే సొంతం ఆయనే అందరివాడు ఈ శ్రీనివాసుడు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

అతను ఒక పేద కుటుంబంలో జన్మించిన అద్భుతమైన మేధావి చిన్ననాటి నుండి కష్టాలను ఎదిరించి కన్న తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలను నిలబెట్టడం కోసం తన్ను తాను ఎంతగానో రిక్తునిగా చేసుకొని సమాజం పట్ల వ్యవస్థల పట్ల రాజకీయాల పట్ల కుటుంబాల పట్ల బంధువుల పట్ల స్నేహితుల పట్ల ఉద్యోగ ధర్మం పట్ల ఊహించని పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటూ కష్టకాలంలో జీవిస్తున్న కార్మికులకు అండగా నిలుస్తూ కార్మిక నేత మా శ్రీనన్న అని పిలుచుకునే గర్వమైన స్థాయికి చేరుకొని తానొక్కడై అందరికీ ఆప్తుడై వికలాంగులకు సమీప బంధువుడై పేదల గుండెల్లో మనిషి రూపంలోని మహనీయుని మానవత్వాన్ని చాటుతూ అంచలంచెలుగా ఎదిగి పుస్తక రచయితగా ఉద్యోగ సంఘాల నేతగా జాతీయస్థాయి ఎన్జీవో నేతగా ఎదుగుతూనే అన్ని పార్టీల రాజకీయ నేతలతో ఉద్యమకారులతో మహనీయులతో మంత్రులు ముఖ్యమంత్రులతో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకొని నవయుగానికి నవతరానికి ఉద్యమ భావాలను విద్యా భావాలను సామాజిక భావాలను నూరిపోస్తూ ఎంత ఎదిగిన ఒదిగి ఉంటూ సామాన్య జీవితానికి అలవాటు పడి కాలినడకను కమ్మనితనంగా భావిస్తూ ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఆనందభరితంగా అనుభవిస్తూ జీవితమంటే గర్వం కాదు మనిషి జీవన విధానంతో పలువురికి సహాయపడగలరని అన్నీ ఉన్న గర్వానికి దూరంగా ఉంటూ సమాజానికి దగ్గరగా ఉంటూ తన సమీప సమాజాన్ని చక్కపరచడం కోసం సామాన్యులతో సహవాసం పెంచుకొని చిరునవ్వు పలకరింపుతో చిరస్థాయిగా నిలిచిపోయే మార్గదర్శకాలను నిర్మించుకుంటున్నారు.ఉద్యోగ సంఘాల నేత గానే కాకుండా విద్యావేత్తగా ఉద్యమ నాయకునిగా దశాబ్ద కాలం పాటు విద్యావ్యవస్థలను ఒంటరిగా శాసించిన శక్తివంతునిగా ఉద్యోగ ఎన్నికల్లో ఓటమినెరుగని ఉద్యోగ సంఘాల నేతగా డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తెలుగు సమాజానికి సుపరిచితమైన భావాలతో తనదైన మేధస్సుతో మరో చరిత్రకు మార్గం వేసుకుంటున్నారు.

**డాక్టర్ పుల్లా శ్రీనివాస్ జీవనశైలి విధానం..**

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని అన్ని ప్రాంతాల్లోని గుడిసెవాసులకు కొండంత అండ శ్రీనన్న అనే పేరు. వందలాది కార్మిక, కర్షక యూనియన్లకు నేనున్నానంటు అండగా నిలిచే వ్యక్తి పుల్లా శ్రీనివాస్. విశ్వ విద్యాలయ స్థాయిలో విద్యనభ్యసిస్తున్న వారికి ఒక మార్గదర్శి, దిశానిర్దేశకుడిగా నిలుస్తూ పాఠాలు బోధిస్తున్నారు డా.పుల్లా శ్రీనివాస్. కవి, రచయిత, సంపాదకుడు, ఉద్యోగిగా, అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా, పూలే అడుగుజాడలే ఆదర్శంగా, సద్బుండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం శ్రమియించే ఒక అసమాన్యుడు. అందరికి కావాల్సినవాడు... అందరివాడు... ఈ శ్రీనివాసుడు... ఆయన జీవిత విశేషాలు మీ కోసం

**బాల్యం, విద్యాభ్యాసం..**

ఉమ్మడి వరంగల్ జిల్లా హసన్‌పర్తి మండలం పెగడపెల్లి గ్రామానికి చెందిన పుల్లా కాంతమ్మ, పీరయ్య దంపతులకు నలుగురు సంతానం కాగా... వారిలో పెద్దవాడు డా. పుల్లా శ్రీనివాస్. బాల్యం మొత్తం హన్మకొండ పరిసరాల్లో గడిచింది. ఇక విద్యాభ్యాసం అంతా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే జరిగింది. ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్(పీహెచ్డీ పూర్తి), ఎంఎస్సీ కెమిస్ట్రీ కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి పూర్తి చేశారు. 2010లో మేనేజ్‌మెంట్ ఆఫ్ వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ఇన్ తెలంగాణ అనే అంశంపై పరిశోధనను పూర్తి చేసి డాక్టరేట్ సైతం పొందారు.

**ఉద్యోగ, వ్యక్తిగత జీవితం..**

కాకతీయ విశ్వ విద్యాలయంలో ఉన్నత చదువు చదువుతున్న క్రమంలోనే నాలగవ తరగతి ఉద్యోగిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే పదోన్నతులు పొందుతూ... ప్రస్తుతం పీజీ విద్యార్థులకు పాఠాలు బోధించే స్థాయికి ఎదిగారు. 1996లో వివాహబంధంలోకి అడుగుపెట్టిన పుల్లా శ్రీనివాస్‌కు ముగ్గురు పిల్లలు. సుభాష్, చంద్రకాంత్ కిరణ్ కుమారులు కాగా సిరి కుమార్తె. ముగ్గురు పిల్లలు ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

**లీడర్ గా..**


1989లో యూత్ కాంగ్రెస్ లీడర్‌గా మొదలైన పుల్లా శ్రీనివాస్ ప్రస్థానం సీపీఎం, సీపీఎం అనుబంధ కార్మిక, యువత, విద్యార్థి విభాగాలతో పాటు పలు సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా 2015 ఏప్రిల్ నుండి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. దానితో పాటు 2005-2007 వరకు ఎన్జీఓ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఆర్గనైజేషన్,2013 డిసెంబర్ నుంచి 2015 డిసెంబర్ వరకు ఎన్జీఓ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు,2009 ఫిబ్రవరి 19 నుండి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికై నేటి వరకు కొనసాగుతున్నారు,కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో పలు ఉద్యోగ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఏర్పాటు అనంతరం వామపక్ష పార్టీల నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**సేవకుడిగా..**

నీ కోసం జీవిస్తే నిలోనే నిలిచిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అన్న అంబేద్కర్ మాటల స్ఫూర్తితో సమీకరించు బోధించు పోరాడు అనే నినాదంతో అటు సమాజ సేవ చేస్తూ... ఇటు ప్రజల హక్కుల కోసం డా. పుల్లా శ్రీనివాస్ పోరాడుతున్నారు. ఈ క్రమంలోనే స్వగ్రామంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పారు. బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందిస్తున్నారు. సమాజ సేవలో భాగంగా పబ్లిక్ సర్వీస్ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి పేదవారికి వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో తన సొంత ఖర్చులతో వాలంటీర్లను ఏర్పాటు చేసి పేద వారికి వైద్యం అందించడంలో తన తోడ్పాటును అందిస్తున్నాడు. అంతే కాకుండా అనేక సందర్భాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన శిక్షణను ప్రతీ ఏటా వందలాది మందికి అందిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత దుస్తుల పంపిణీ, సాయం అంటు వచ్చిన వారికి ధన సాయం ఇలా అనేక రూపాల్లో ఆయన తన సేవానిరతిని కొనసాగిస్తూనే ఉన్నారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలిగా...**

కొడుకుగా, భర్తగా, తండ్రిగా కుటుంబ ధర్మంతో పాటు ఉద్యోగిగా, నాయకుడిగా, సలహాదారుడిగా, మార్గదర్శిగా ఉంటూనే ఇతర అంశాలపై ఆయన దృష్టి సారించారు. తెలుగు భాషపై మక్కువతో పుస్తక పఠనంతో పాటు రచనలు చేశారు. కవిత్వం, నవలలు, పుస్తకాలు రాశారు. అటు అకడమీషియన్‌గా తెలంగాణ పాలనపై తెలంగాణ ప్రభుత్వ పాలన అనే పుస్తకాన్ని రాశారు. గురుకుల విద్యలో వచ్చిన మార్పులపై గురుకుల విప్లవం అనే పుస్తకాన్ని రాశారు. ఇక ఆశల తీరం, ఆత్మసంకల్పం, మనో చింతన వంటి పుస్తకాలను రాశారు. ఇక అకడమిక్ పరంగా పరిశోధన పుస్తకాలు, అనేక పత్రికా వ్యాసాలు రాశారు.




# తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

**రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**
**వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**

**హైదరాబాద్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

# అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

**భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# మేకకు ఆకుల కోసం వెళ్లి నాలాలో పడ్డ వ్యక్తి

**నిచ్చెన వేసి కాపాడిన స్థానికులు**

**హైదరాబాద్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్) :**

మేకకు ఆహారం కోసం ఆకులు కోయడానికి వెళ్లిన ఓ వ్యక్తి.. పట్టుతప్పి నాలాలో పడిపోయాడు. హైదరాబాద్‌లోని పాతబస్తీ పరిధి యాకుత్‌పురాలో ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. గౌస్ అనే వ్యక్తి తన మేక కోసం ఆకులు కోస్తూ.. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నాలాలో ప్రమాదవశాత్తూ పడిపోయాడు. స్థానిక ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ వాసే.. స్థానికుల సాయంతో అతడిని కాపాడారు. నిచ్చెన వేసి తాడు సాయంతో బయటకు లాగారు. అతడు క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

**నాగార్జునసాగర్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## సంపాదకీయం

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగించుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జివిస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

## ఖమ్మం జిల్లాలో జోరు వర్షాలు

**ఆకేరు వాగులోని చెక్‌డ్యాం మీదుగా వరద నీరు**
**గతేడాది వరదలు తలచుకుని ముందస్తు చర్యలు**

**ఖమ్మం,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో రెండు రోజులుగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వరద రావటంతో పాలేరు జలాశయం మత్తడి దుంకి ప్రవహించింది. సాయంత్రం 18,500 క్యూసెక్కులకు వరద ఉధృతి పెరగటంతో అలుగు ఉప్పొంగుతోంది. ఆ స్థాయి వర్షాలు మున్నేరు ఎగువన కురిసి ఉంటే ఇప్పటికే వాగు ఉగ్రరూపం దాల్చేదే. ఆకేరు వాగులోని చెక్‌డ్యాం మీదుగా వరద నీరు పారుతోంది. పరిసరాల్లోని చెరువులు నిండటానికి సిద్ధంగా ఉన్నాయి. ఎగువ నుంచి వరద వస్తుండటంతో మున్నేరులో ప్రస్తుతం పది అడుగుల వద్ద నీరుంది. ఆకేరు పరిసరాల్లో వర్షం కురిస్తే రాత్రి వరకు 14అడుగులకు చేరుకుంటుందని నీటిపారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మున్నేరు వరద విలయంతో గతేడాది సెప్టెంబరు 1న ఖమ్మం జిల్లాకేంద్రం అతలాకుతలమైంది. పరీవాహక కాలనీల్లోని ఇళ్లు నీట మునగటంతో జరిగిన నష్టం నుంచి పేదలు ఇంకా కోలుకోలేదు. నాటి విషాద దృశ్యాలను తలచుకుంటే ఒళ్లు జలదరిస్తుందని, భారీ వర్షాలు కురవనున్నాయని తెలిస్తే వణుకు పుడుతోందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించటంతో అప్రమత్తమయ్యారు. గతంలో మున్నేరుకు వచ్చే వరదను అంచనా వేయకపోవటంతోనే రాత్రికిరాత్రే ఉపద్రవం ఎదురైంది. ఈసారైనా అధికారులు అప్రమత్తంగా ఉంటూ.. ఆకేరు వాగు, ఎగువనున్న చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలించి వరద రాకను పసిగట్టి ప్రజలకు సూచనలిస్తేనే ముప్పు తప్పుతుంది. ఈనెల 14నుంచి 17వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించింది. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్‌ప్రకటించారు. యంత్రాంగం కార్యస్థానంలో ఉండాలన్నారు.

# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

**600 కోట్ల గుడ్ల అవినీతిపై ఆధారాలు చూపగలరా**
**టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే మాట్లాడితే ఎలా**
**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై మండిపడ్డ అడ్లూరి**

**జగిత్యాల,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ పక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టెండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## సుప్రీం తీర్పుతో కళ్లు తెరవాలి

**రాజ్యాంగ రక్షణకే తమ పోరాటం అన్న దాసోజు**

**హైదరాబాద్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరిండాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్వాగతించారు. రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసే వారికి ఇదో హెచ్చరిక అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు- పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు- వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

### మీరు దాడి చేస్తే..బ్రహ్మోస్‌తో జవాబుచెబుతాం

**హైదరాబాద్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

తాము సింధూ జలాల కోసం ఎంత వరకైనా పోరాడతామన్న పాక్ ప్రధాని వ్యాఖ్యలపై మైదరాబాద్ ఎంపిఓవైసీ ఘాటుగా స్పందించారు. ఈ హెచ్చరికలపై తాజాగా హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అర్థంలేని మాటలు మాట్లాడొదంటూ ఫైర్ అయ్యారు. మీరు కయ్యానికి కాలు దువ్వితే మేము ఏం ఖాళీగా కూర్చొము అని సమాధానం ఇచ్చారు. మా వద్ద బ్రహ్మోస్ ఉన్నాయి. పాక్ ప్రధాని ఇలాంటి చెత్తమాటలు మాట్లాడటం మానుకోవాలంటూ హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు భారత్ విషయంలో ఎంతమాత్రం పనిచేయవని స్పష్టం చేశారు. ఇక చాలు అయ్యిందేదో అయిపోయిందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గతంలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ 'అణు' హెచ్చరికలు చేయడాన్ని కూడా ఒవైసీ తిప్పికొట్టారు. భారత్ విషయంలో ఆయన మాట్లాడిన మాటలు, వాడిన పదజాలం గర్హనీయమని అన్నారు. అమెరికా వేదిక నుంచి ఆయన ఈ మాటలు మాట్లాడటం దురదృష్టకరమన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో బయటకు రావద్దు

**నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయం తో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

### వరుడిని భుజాలపై వాగు దటించిన బంధువులు

కరీంనగర్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):వరద ఉధృతి కారణంగా పెళ్లికొడుకును భుజాలపై మోసుకెళ్లి వాగు దాటించారు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా గన్నేరువరంలో జరిగింది. పెళ్లికి వెళ్లాల్సిన వరుడు ఇవతలే చిక్కు పడడంతో ఈ రకంగా వాగు దాటించారు. ఊర చెరువు మత్తడి ప్రవాహం ఎక్కువై రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో బంధువులు వరుడిని మోసుకెళ్లి అవతలి ఒడ్డుకు చేర్చారు. లో లెవల్ కల్వర్టు సమస్యతో ఏటా వర్షాకాలంలో ప్రజలు ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**
**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**

**హైదరాబాద్,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

### తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించిన పోలీసులు

మంచిర్యాల,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తాండూరు మండలంలోని నర్సాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మారుమూల గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దొడ్డిగూడెంలో తొమ్మిది నెలల గర్భిణి యమునకు పురిటి నొప్పులు వచ్చాయి. ఆమెను వాగు దాటించేందుకు కుటుంబసభ్యులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై కిరణ్ కుమార్.. పోలీసు సిబ్బంది, ఈతగాళ్లను ఘటనాస్థలికి పంపారు. వారు తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించి అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె మగబిడ్డకు జన్మనిచ్చినట్టు- వైద్యులు తెలిపారు.

## ఖజానా దొంగల పట్టివేత

**మొత్తం ఆరుగురిని పట్టుకున్నట్లు సమాచారం**

**హైదరాబాద్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దొంగతన చేసిన దోపిడీ దొంగలను పోలీసులు పట్టు-కున్నట్లు- సమాచారం. పటాన్ చెరువు సర్వీసు రోడ్ వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకున్నారు. సంగారెడ్డి సమీపంలో మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖజానా జ్యువెలరీ షాపులో అభరణాలను ఆరుగురు దొంగలు ఎత్తుకొని రెండు బైక్ లపై పారిపోతుండగా పోలీసులు పట్టు-కున్నారు. ముఖానికి మాస్కు, తలపై క్యాపు, చేతులకు గ్లౌజులు వేసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టు-కున్నారు. దొంగతనం చేసిన బైక్ లనే దోపిడీకి వాడినట్లు-గా పోలీసులు గుర్తించారు. మంగళవారు పది గంటల సమయంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో (ఔరశశిశ ఓ।÷బ్గి÷గ్।÷సా) దొంగలు తుపాకులతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తుపాకులతో సిబ్బందిని బెదిరించి బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే.

### బైక్‌ను తప్పించబోయి బోల్తాపడ్డ స్కూల్ బస్సు

**నాగర్ కర్నూల్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

నాగర్ కర్నూల్ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఓ బైక్ ను తప్పించబోయి స్కూల్ బస్సు బోల్తా పడింది. ఈ ఘటన గన్యాగుల గ్రామ శివారులో చోటు-చేసుకుంది. బుధవారం ఉదయం పెద్దకొత్తపల్లి ఆల్ సెంట్స్ మోడల్ స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే క్రమంలో బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాద సమయంలో పొలంలో వారి నాట్లు- వేస్తున్న కూలీలు వెంటనే స్పందించి.. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా.. మిగతా వారందరూ క్షేమంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 20 మంది విద్యార్థులు ఉన్నారు.

### భారీ వర్షాలకు కట్టలేరు చెక్‌డ్యామ్‌పై వరద ఉధృతి

**ఖమ్మం,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఎర్రుపాలెం మండలం కట్టలేరు చెక్ డ్యాంపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. అదేవిధంగా మధిర- వైరా ప్రధాన రహదారిపై కృష్ణాపురం వద్ద పాలవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మరోవైపు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న మధిర మండలం చిలుకూరు సమీపంలోని కూడలి వద్ద వైరా నది, కట్టలేరు కలిసే సంగమ ప్రాంతంలో వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. దీంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు పరిశీలించిన వరంగల్ కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్





**మర్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్**

**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలి ప్రజలను కోరిన ఎమ్మెల్యే నాగరాజు**

జై భీమ్, న్యూస్ వరంగల్

భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు పరిశీలన తో పాటు పోతన రోడ్ లో గల మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించి భోజన వసతులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్న నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్.ఆర్ నగర్ 100 ఫీట్ల రోడ్ ప్రాంతం లో కురిసిన అకాల వర్షానికి వర్షపు నీళ్ళు ఇళ్లల్లోకి చేరి అలాగే నాళాలు పూర్తిగా జలమయమై సందర్భంగా జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ తో కలిసి నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రానున్న 72 గం.లు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అధైర్య పడవద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతికూల పరిస్థితుల నేపద్యం లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఆహారం తో పాటు మెడిసిన్స్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని స్థానికులకు సూచించారు. అలాగే కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తూ నాలాలు ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు 30 కోట్ల రూపాయలతో ప్రణాళిక సిద్ధం చేసి గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువచ్చి శాశ్వతంగా వర్షం ముంపునకు గురి కాకుండా నిర్మాణాలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గొన్నారు.



# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవు

**ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**




వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు. వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నఅధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను నేరమని యువతకు గుర్తు చేసేందుకుగాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇప్పటి వరంగల్ వరకు ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హన్మకొండ 242, వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నారు. ఇపైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి పాల్గొన్నారు.

## కే.యూ.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ గా ఆచార్య ఈసం నారాయణ, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు




జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కతీయ విశ్వవిద్యాలయ ఎస్సి.ఎస్టీ ఉద్యోగుల సంఘానికి 2025 నుండి 2028 మూడు సంవత్సరాల కాలానికి నూతన బాధ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు, రిటర్నింగ్ ఆఫీసర్, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు, వీరిలో ప్రెసిడెంట్ గా ఆచార్య ఈసం నారాయణ రెండవ సారి ఎన్నికయ్యారు , వైస్ ప్రెసిడెంట్లుగా పి. భాస్కర్, ఎన్. కిరణ కుమార్, జనరల్ సెక్రటరీ గా డాక్టర్ పుల్లా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లు గా భుఖ్యా రాజు, రాదండి నరేష్, ట్రెజరర్ గా డి.ఆనందం, కార్యవర్గ సభ్యులు గా ఎం. బుచ్చయ్య, బొక్క మొగిలి, ఎస్. మహర్షి, బి. ప్రభాకర్, ఎం. రాజేష్, ఐ.శ్రీకాంత్, జి.సేవ్యా, కే. వెంకట్ నర్సయ్య, ఉనట్టు తెలిపారు, వీరిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## ఆగస్టు 15 సందర్భంగా కే.యూలో సర్క్యులర్ జారీ చేసిన రిజిస్ట్రార్ ఆచార్య వీ.రామచంద్రం

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, ఆగస్ట్ 15వ తేదీ (శుక్రవారం) ఉదయం 8:00 గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవైనున్నారు. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు కార్యక్రమానికి హాజరుకావాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విడుదల చేసిన సర్క్యులర్‌లో కోరారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్‌కు నూతన మెడ్‌కల్ ఆఫీసర్ నియామకం



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్‌కి నూతన మెల్ మెడికల్ ఆఫీసర్‌గా డా. కె. శంకర్, ఎం.బి.బి.ఎస్.ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు డా. శంకర్ ప్రధాన క్యాంపస్‌లోని హెల్త్ సెంటర్‌తో పాటు, సుబేదారిలో ఉన్న యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని హెల్త్ సెంటర్‌లో కూడా సేవలు అందించాల్సినదిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. కె. శంకర్‌ను అభినందించారు.

## మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించిన వి.సి ప్రతాప్ రెడ్డి




జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు చేపట్టిన సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ఆవరణలో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు భాగస్వాములయ్యారు. అనంతరం మాదక ద్రవ్యాల వినియోగం మరియు దాని దుష్పరిణామాలను సూచించే గోడపత్రికలను ఆవిష్కరించారు. అలాగే క్యాంపస్‌లోని వివిధ శాఖలు, ప్రిన్సిపల్ కార్యాలయాలు, ఇతర విభాగాలలో కూడా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించబడ్డట్లు సమాచారం.

## భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ**




జై భీమ్ న్యూస్ సిద్ధిపేట

సిద్ధిపేట జిల్లా నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉన్నందున కాంగ్రెస్ పార్టీ,తాజా,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ప్రతి గ్రామంలో తిరిగి ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని ఇంచార్జ్ హరికృష్ణ, సూచించారు, హరికృష్ణ, మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు,పట్టణంలో నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలసి వెంటనే పర్యటించి అట్టి విషయాలని వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి







**వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో క్యాంపులు నిర్వహించాలి**
**వైద్యులు అందుబాటులో ఉండాలి**
**పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు**

జై భీమ్ న్యూస్, హన్మకొండ

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి, క్షేత్రస్థాయిలో క్యాంపులను నిర్వహించాలి వైద్యులు అందుబాటులో ఉండాలి. తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) లితెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐ.ఏ.ఎస్లిఈ రోజు పరకాల ఏరియా ఆసుపత్రిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిద్దాపూర్, వంగ పహాడ్ గ్రామాన్ని డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ ఏ అప్పయ్య,తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి, పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రిలో, జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలను గురించి, పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏరియా ఆసుపత్రిలోని ఫీవర్ వార్డు ఎన్సిడీ క్లినిక్, ఫార్మసి విభాగం తనిఖీ చేశారు. అనంతరం సిద్దాపూర్ పి.హెచ్.సి మరియు పి.ఎచ్. సి పరిధిలోని వంగపహాడ్ గ్రామాన్ని సందర్శించి డెంగ్యూ కేసు నమోదైన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నెట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని , డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన ,పరిసరాల పరిశుభ్రత పైనఅవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని.మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. స్కూల్లలో,సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని.,దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, ఖాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్పెషల్ ఆఫీసర్స్ తో పర్యవేక్షణచేపిస్తున్నారని,మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, ఆకస్మిక సందర్శనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.ఏ. అప్పయ్య, డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహెచ్వో, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి మదన్మోహన్రావు డాక్టర్ శ్రీ పాల్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు ప్రమాణాలు పాటించాలి

**ఆయా కంపెనీలపై పీసీబీ అధికారులు తరచూ నిఘా ఉంచాలి**
**ప్రజల ఆరోగ్యంపై ఉదాశీనత వద్దు**
**పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు... ప్రమాణాలు పాటించాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ (సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్లో బుధవారం ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. కాగా, ఈ సమావేశానికి హాజరైన అటవీ, పర్యావరణ శాఖ ప్రిన్స్పల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈ రఘు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, వెంకన్న, రవిశంకర్, పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల నుంచి పరిశ్రల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. కాగా, అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో... స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ మంత్రి ప్రశ్నలు వేశారు. ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరం అయితే ప్రభుత్వం తరఫున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరానెంటల్ పరిరక్షకులు, సెంట్రల్ పిసిబి అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్స్పెక్షన్ చేస్తున్నట్టు మంత్రి సురేఖకి పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. కంప్యూటరైజ్డ్ ఇన్స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్టు వెల్లడించారు. జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని... ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషితం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు. నీటి కలుషితం కావొద్దని... భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు. పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని... అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. అయితే, చాలా ముఖ్యమైన సమావేశానికి కొన్ని కంపెనీ ప్రతినిధులు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి ఆయా కంపెనీలు వారి సంస్థల్లోని చిన్న చితకా ఉద్యోగులను పంపడం సరికాదన్నారు. పర్యావరణ శాఖ మంత్రి అనే ఛైర్ కి గౌరవం ఇవ్వాల్సి అనివార్యత ఉందన్న విషయం గుర్తించాలన్నారు. ఆ విషయాన్ని సదరు కంపెనీల ప్రతినిధులు తెలుసుకోవాలన్నారు. కంపెనీలకు అనుమతుల్లో ఉదాశీనత సరికాదని పీసీబీ అధికారులను హెచ్చరించారు. ఎక్కడైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. చౌటుప్పల్ ఏరియా నుంచి పర్యావరణ పరిరక్షణ, నీటి కలుషితం మీద విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిపై చాలా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. పర్యావరణ చట్టాల మేరకు పీసీబీకి, రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని అధికారులున్నాయన్న విషయం మరిచిపోవద్దన్నారు. నిబంధనలు, ప్రమాణాల మేరకు చర్యలు తీసుకుంటనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. నీటి కలుషితం కూడా తగ్గుతుందని వివరించారు. రెయిన్ వాటర్ ను కలుషితం చేయకూడదన్నారు. గాలి కలుషితం చర్యలు సాధ్యమైనంత తగ్గించాలన్నారు. కలుషితం జరిగి మానవ ఇబ్బందులు జరిగే కంటే ముందు నివారిస్తే మంచిదని మంత్రి పరిశ్రమ ప్రతినిధులు, పీసీబీ అధికారులకు హితవు పలికారు. కరోనా తర్వాత చిన్న చిన్న విషయాలకే మరణాలు సంభవిస్తున్నాయని, అయితే, కరోనా తర్వాత పర్యావరణ పరిరక్షణ మరింత కీలకమైందన్నారు. సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరమన్న విషయం గుర్తించాలన్నారు. తమ కంపెనీల్లో ఏది ఎలా ఉందో వారికే బాగా తెలుసు అని గుర్తు చేశారు. అందుచేత, సెల్ఫ్ ఇన్స్పెక్షన్ చేసుకోవాలన్నారు. పీసీబీ తరఫున కూడా రైడ్స్ జరుగుతాయని అన్నారు.

# దివ్యాంగుడి చోరీ యాత్రలు

**కదులుతున్న రైళ్లల్లో బ్యాగుల్లో చోరీ**
**అరెస్ట్ చేసిన నెల్లూరు రైల్వే పోలీసులు**

నెల్లూరు,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):

దివ్యాంగుడే..కానీ చేసేది మాత్రం దొంగతనం..రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే అతడి టార్గెట్..రాత్రివేళ్లలో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి తన చోరీకళ ప్రదర్శిస్తాడు. చాకచాక్యంగా బ్యాగుల్లోంచి విలువైన వస్తువులు మాయం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కదులుతున్న రైళ్లలో లక్షల సొత్తు కాజేసిన కేటుగాడు. దివ్యాంగుడిగా టికెట్టు- తీసుకొని దర్జాగా చోరీలు చేస్తున్న అంతర్ రాష్ట్ర గజదొంగను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కదులుతున్న రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గజదొంగను నెల్లూరు రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే డీఎస్పీ వివరాల ప్రకారం..నెల్లూరు, గూడూరు, కావలి సహా పలు రైల్వే స్టేషన్ల పరిధిలో జరిగిన రైలు దొంగతనాల కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు జనశతాబ్ది ఎక్స్ప్రెస్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా అతను పాత నేరస్తుడని, గతంలో హైదరాబాద్, విజయవాడ, కర్నూలు, నంద్యాల, తిరుపతి రైల్వే స్టేషన్లలో జరిగిన 10కి పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు- బయటపడింది. అతని దగ్గర నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్టాప్లు, 143 గ్రాముల బంగారం మొత్తం సుమారు రూ. 12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. దివ్యాంగుడిగా రైల్వే టికెట్ తీసుకుని రాత్రి వేళల్లో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి నిద్రలో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, విలువైన వస్తువులను అపహరించడం ఈ దొంగస్టయిల్. అని డీఎస్పీ వెల్లడించారు.

# నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

హైదరాబాద్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):

దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని నరేంద్ర మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

జై భీమ్ న్యూస్, వరంగల్

నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ బాయ్స్, యాకూబ్ పుర, వరంగల్ నందు సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ నార్కోటిక్ డిపార్ట్మెంట్ డిఎస్పి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి, జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి రమేష్ బాబు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించడం జరిగింది. అదేవిధంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి మాట్లాడుతూ దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసం ఉంటే విద్యార్థులు ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని ఉన్నత శిఖరాలను సాధించగలరని సూచించారు నేడు ఉన్నత పదవులలో ఉన్నవారు ఒకప్పుడు పేద కుటుంబాల నుంచి కష్టపడి చదువుకొని వచ్చినవారే అని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. జిల్లా వైద్యాధికారి సాంబశివరావు మాట్లాడుతూ తాను కూడా ఒక ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లోనే చదువుకున్నానని అక్కడి నుండే ఎం.బి.బి.ఎస్ సీటు సాధించానని యువత ఎప్పుడూ మాదకద్రవ్యాలకు లోను కాకుండా వారి బంగారు భవిష్యత్తు కోసం పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని వీడియోల రూపంలో విద్యార్థులకు ప్రదర్శింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమంత్ , మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అరుణ, హేమలత, అనిరుధ్,పావని, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఎన్.సి.సి ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ




జై భీమ్ న్యూస్ వరంగల్

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 4(టీ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్.సి.సి వరంగల్ ఎన్.సి.సి క్యాడట్స్ హర్ ఘర్ పర్ తిరంగ ర్యాలీ దేశభక్తి మరియు ఐక్యతను ఉత్సాహంగా ప్రదర్శిస్తూ, 4(టీ) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్.సి. సి, వరంగల్ భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగ ర్యాలీని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో యూనిట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వింగ్ కమాండర్ వినోద్ కుమార్ ఆర్య నాయకత్వంలో ఎన్.సి.సి క్యాడెట్లు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా యొక్క శక్తివంతమైన రంగులతో అలంకరించబడిన ర్యాలీ, ఎన్.సి. సి. యూనిట్ నుండి ప్రారంభమై వరంగల్ యొక్క ముఖ్య వీధుల గుండా కొనసాగింది. భారత స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉన్న గర్వం మరియు త్యాగాలను ప్రతిధ్వనించే దేశభక్తి నినాదాలు చేస్తూ క్యాడెట్లు పరిపూర్ణ క్రమశిక్షణతో కవాతు చేశారు. ఈ ర్యాలీ యొక్క లక్ష్యం దేశం యొక్క స్వాతంత్ర్యాన్ని జరుపుకోవడమే కాకుండా తిరంగ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం మరియు ఐక్యత, సమగ్రత మరియు సామరస్యం యొక్క ఆదర్శాలను కాపాడటం పట్ల పౌరులలో బాధ్యతాయుత భావాన్ని కలిగించడం.

# కే. యూ చరిత్ర విభాగ పరిశోధకుడు పోతరనేని తిరుపతి సంపాదకీయంలో వచ్చిన హిస్టరీ అండ్ కల్చర్ అఫ్ గొల్లస్ ఇన్ తెలంగాణ పుస్తకాన్ని ఆవిష్కరించిన కే.యు వి.సి

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కతీయ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ పరిశోధకుడు డాక్టర్ పోతర్నేని తిరుపతి సంపాదకీయం లో వచ్చిన "హిస్టరీ అండ్ కల్చర్ అఫ్ గోల్లాస్ ఇన తెలంగాణా (హిస్టరీ అండ్ కల్చర్ అఫ్ గొల్లస్ ఇన్ తెలంగాణ)" పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, సోషల్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ పి. తిరుపతి గైడ్, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ పాల్గొన్నారు. డాక్టర్ తిరుపతి ని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# పేలకు వైద్యం అందించాలన్నదే అమ్మ కోరిక

**అలా మొదలయ్యిందే బసవతారకం ఆస్పత్రి**
**అమరావతిలో ఆస్పత్రికి బాలయ్య శంకుస్థాపన**

అమరావతి,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):

పేదవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడం తన తల్లి కోరిక అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తోందని ఆయన చెప్పారు. లాభాపేక్ష లేని ఈ ఆసుపత్రి.. దాతల సహకారంతో నడుస్తుందన్నారు. అమరావతిలో బసవతారం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అంధకార పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు- చెప్పారు. ప్రస్తుతం ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టామన్నారు. వర్షం రూపంలో భగవంతుడు కూడా ఆశీస్సులు కురిపించాడని ఆనందం వ్యక్తంచేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం బాలయ్యతో కలిసి పూజా కార్యక్రమంలో మోహనకృష్ణ పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# 17 నుండి కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు







**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఉర్సు ఉత్సవాల నిర్వహణపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమావేశం ఈనెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలకు వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నట్లు మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, బందోబస్తు, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై మేయర్, గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గౌస్ హైదర్, కాజీపేట దర్గా పీఠాధిపత ఖుస్రూ పాషా, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దర్గా పీఠాధిపతి, మేయర్, గ్రేటర్ కమిషనర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, విద్యుత్ దీపాల అలంకరణ, జనరేటర్, తదితర ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఉత్సవాల నేపథ్యంలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహిస్తామన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దర్గా ఉత్సవాల నేపథ్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు, నిర్వహణ కు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ" గా డా. రాజ్ కుమార్ చిలువేరు ఏకగ్రీవ ఎన్నిక

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

దరాబాద్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 8వ సదస్సులో, కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి హెడ్‌గా, యూనివర్సిటీ హాస్టళ్లకు జాయింట్ డైరెక్టర్‌గా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పదవులకు ఎంపికైనవారు – జనరల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఇ. సుధారాణి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్, జనరల్ సెక్రటరీ డాక్టర్ అంకం జయ ప్రకాష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ బి. లావణ్య, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, ప్రొఫెసర్ వడ్డానం శ్రీనివాస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్, జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ గాజుల దయాకర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్, ట్రెజరర్ డాక్టర్ బి. శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఈ సదస్సులో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె. విజయ బాబు బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రెండేళ్లపాటు పదవుల్లో కొనసాగనున్నారు. తన ఎన్నికకు మద్దతుగా నిలిచిన కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సభ్యులకు డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు ఎన్నికపై యూనివర్సిటీ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కే.యూ బి.సి సెల్,మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ నూతన సంచాలకులుగా డాక్టర్ బొడిగే. సతీష్ నియామకం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ బి.సి.సెల్,మహాత్మా జ్యోతిరావు పులే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోషల్ ట్రాన్సుర్మేషన్" నూతన సంచాలకులు గా, జియాలజి విభాగ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సతీష్ ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, డాక్టర్ సతీష్ 2004 వ సంవత్సరం లో విశ్వవిద్యాలయం లో ప్రవేశించారు, 6 అంతర్జాతీయ సదస్సు లు, 14 జాతీయ సదస్సులు హాజరై పత్రాలను సమర్పించారు. తెలంగాణా సైన్సు కాంగ్రెస్ లో కూడా ప్రధాన భూమిక వహించారు, ప్రస్తుత సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ పదవి కాలం పూర్తి కావటం తో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు. విద్యార్థులు డాక్టర్ సతీష్ ను అబినందించారు.

## ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

**అమరావతి,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ–వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

## కడెం జలాశయానికి భారీగా వరద

**నిర్మల్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని కడెం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. అధికారులు అప్రమత్తమై రెండు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 695.300 అడుగులకు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎగువన కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీటి విడుదల మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

### గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

హైదరాబాద్,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

## వైశ్యకులస్తులుచే అపోవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**జై భీమ్ (శ్రీకాళహస్తి ప్రతినిధి):**




శ్రీకాళహస్తిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వైశ్యకులస్తులచే అపోవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోటిలింగాల శశిధర్ ,ఉపాధ్యక్షులు అయితా మురళి కృష్ణ ,ప్రధాన కార్యదర్శి మురారి జె. స్వరూప్, సంయుక్త కార్యదర్శి, గునుపూటి సుమంత్ కుమార్, కోశాధికారి,ముచ్చేలి కార్యవర్గ సభ్యులు అయితా బాలాజీ కృష్ణ, చిదేళ్ళ మహేష్ బాబు బచ్చు నరేష్ ,గంగిశెట్టి బాలాజి, జూలుగంటి మెగాదీప్, ముచ్చేలి మునిరాజు, జాలాది మోహన్ అధ్యక్షులు తబ్బుల సుబ్బరామ గుప్త,అరోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుల, కోటిలింగాలనిరూప, ఉపాధ్యక్షులుతబ్బులసబిత ,అయితా అర్చన, మురారిలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈసందర్భంగా అపోవా కమిటీ సభ్యులనుద్దేసించి శ్రీకాళహస్తి అధ్యక్షులు మాట్లాడుతూ కే.ఆర్. క్రిష్ణయ్య శెట్టి 1995 లో ఈ అవోప ట్రస్ట్‌ను స్థాపించారని తెలిపారు. ఈ సంఘం యొక్క ముఖ్యఉద్దేశం ఆర్య వైశ్యలకు,ఆర్య వైశ్య విద్యార్థులకు విద్యా, వైద్యం, ఉపాధి కల్పించడమే కోసం పనిచేస్తోందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య విద్యార్థుల ప్రతిభను వెలిక తీయడం కోసం ప్రత్యేక విద్యా ఫౌండేషన్ ఏర్పాటుచేసి నిరుద్యోగులకు యువతకు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా 50లక్షలరూపాయలు బ్యాంక్ లో డిపాజిట్ చేసి ఉన్నామని తెలిపారు. ఈ నిధులతో నిరుద్యోగు యువతకు, వారి భవిష్యత్తుకు ప్రణాళికకు ఆర్థిక సహాయం అందజేస్తామని వివరించారు. ఇలా మరికొన్ని సేవా కార్యక్రమాలు ఈ ట్రస్ట్ ద్వారా చేస్తూ ముందుకు పోతున్నామని, శ్రీకాళహస్తిలో నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులంతా ఈ ట్రస్టు అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

## భారీ వర్షాలతో కలెక్టర్ అప్రమత్తం

**విజయవాడలో పలు ప్రాంతాల్లో పర్యటన**

**విజయవాడ,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**

ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు– పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర తో కలసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు– చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు– చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు– చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు– చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు– పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు– ముందు జాగ్రత్తగా లోతట్టు– ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ– ఎ÷–లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి

**దేశీయ మార్కెట్ బలోపేతం కోసం కృషి ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి భేటీలో అచ్చన్నాయుడు**

**అమరావతి,ఆగస్ట్13(జై భీమ్ న్యూస్):**


రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపోదించినట్లు– మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటు–ందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ– తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు– తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు.ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటు– పడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# ఎంతకాలం "ఇ"వేధింపులు

**పీహెచ్డీ సీట్ల కేటాయింపుకు వీసీ అధ్యక్షతన డీన్స్ ఆమోదం**
**స్వయంగా సీఎం చెప్పిన మాటకే కేయులో దిక్కులేదు**
**విద్య కార్యదర్శి పేరు చెప్పి భయపెట్టిస్తున్నారు**
**అక్రమాలను అన్నిటిని సక్రమం చేసుకుంటూ విద్యార్థుల విషయాన్ని నాన్చుతున్నారు**
**ఎవరి కక్షలను ఎవరు నెరవేరుస్తున్నారు**
**తెలంగాణ ఉన్నత విద్యా మండలి సిఫారసును లెక్కచేయడం లేదు**
**ఎనిమిది నెలలుగా విద్యార్థులను అరిగోస పెట్టుకుంటున్నారు**
**పొంతనలేని కమిటీతో "పోరాళ్ల "జీవితాలను శాసిస్తున్నారు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం అక్రమాలకు నిలయంగా మారిపోయి అత్యంత వేగంగా పతనం వైపు అడుగులు వేస్తుంది.అక్రమార్కులైన అధికారులకు పదోన్నతులు కేటాయించే కాడ పాలకవర్గం పాలకమండలి వర్గం రహస్యంగా సంతకాలు పెట్టి రాజరీకాన్ని ప్రదర్శించారు.గత రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి సిఫారసు లేఖలు1194/2024,దానితోపాటు1186/2024 లేఖల ఆధారంగా 33 మంది విద్యార్థులకు సూపర్ న్యూమరరి కోట కింద సీట్లు కేటాయించుటకు అంగీకారంతో కూడిన అనుమతులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంస్థకు లేఖలు రాయగా అట్టి లేఖల ఆధారంగా ఎంట్రెన్స్ ఎలిజిబులిటీ క్రైటీరియా కింద తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంస్థ లేక నెంబర్1401/2025 ద్వారా 15 మంది విద్యార్థులకు దానితోపాటు 1401/2025 మరో లేక ద్వారా 18 మంది విద్యార్థులకు వన్ టైం మీజర్ కింద సూపర్ న్యూమరరీ సీట్లు కేటాయించాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కు ఆర్డర్స్ మంజూరు చేసినది.తక్షణమే కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన డీన్స్ కమిటీ సమావేశం దివి 28/02/2025 ఉన్నత విద్యా మండలి సంస్థ ఆదేశాలను గౌరవిస్తూ 33 మంది విద్యార్థులకు పిహెచ్డి ప్రదేశాలను కేటాయించాలని సూపర్ న్యూమరరీ సీట్ల కేటాయింపుతో ఆమోదం తెలపడం జరిగింది.దానితోపాటు వివిధ కమిషన్ ఎస్సీ ఎస్టీ బీసీ కమిషన్లు మరికొంత విద్యార్థులకు సిఫారసు లేఖలు ఇవ్వగా డీన్స్ కమిటీ నిర్ధారించిన అనుమతులతో పాటు కమిషన్స్ సిఫారసు చేసిన లేఖలనన్నిటిని దివి 4/03/2025 కాకతీయ


Telangana Council of Higher Education
(A Statutory Body of the Government of Telangana)
Opp : Mahavir Hospital, Mahavir Marg, Masabtank, Hyderabad - 500 028.
Ph. 040-35175435
Website : www.tgche.ac.in, E-mail : secretary@tgche.ac.in, secretarytgche@gmail.com

PROF.SRIRAM VENKATESH
SECRETARY
Lr.No.1401/TGCHE/UMS/201/KU Ph.D Admn./2024 Date:22.03.2025

To
The Registrar,
Kakatiya University,
Warangal.

Sir,

Sub: TGCHE – UMS – Ph.D Admissions – Representation of certain unsuccessful candidates of Ph.D. Entrance Test 2021-22 for admission into Ph.D. Program – Reg.

Ref: 1.Lr.No.395/B3/LU/2025 dated 13.03.2025 from the Registrar, KU Warangal.
2. Lr.No.1194/B3/KU/2024 dated 01.11.024 from the Registrar, KU Warangal.
3.Lr.No.1186/B3/KU/2024 dated 30.10.2024 from the Registrar, KU, Warangal.
4.Govt.Lr.No.206/UE/A2/2024 HE 9UE) Dept. dated 07.02.2024.
5.Lr.No.TSCHE/KU/Ph.DAdmn./Report of the Committee/2024 dated -7th March, 2024 from Prof.V.Venkata Ramana Chairman of the Committee.
6.This office Lr.No.TGCHE/KU/Ph.D. Admn. Enquiry/2024 dated 11.03.2024.
7.This office Lr.No.204/TSCHE/Secy./KU/Ph.D /2024 dated 02.04.2024.
8.Representation of Ph.D.candidates KU final list consists (15 candidates) addressed to Chairman, TGCHE dated 27.01.2025.
9.This office Lr.No.1401/TGCHE/UMS/2021/KU/Ph.D.Admn./2024 dt. 05.02.2025 & 25.02.2025.
10.Lr.No.206/UE/A2/2024 dt. 06.12.2024 of the Spl. Secretary to Govt. HE(UE) Dept. Govt. of Telangana Hyderabad.

****

With reference to the subject and reference 1st cited, and in continuation to the Committee Report in the reference 5th cited above, you have been forwarded two lists vide references 2nd and 3rd consists of 33 candidates for Ph. D Admission who have appeared for the University Ph.D.Entrance Test 2021-22 for admission under Category-II and could not get seat due to dearth of vacancies despite of extending their validity against the vacancies existing and arising upto 31.03.2024. Basing on the Revised Rules and Regulations for the Ph.D. Programme in tune of UGC (Minimum Standards and Procedures for award of Ph.D Degree) Regulations 2022 and its latest amendments issued in No.F.4-19 UGC-NET Review Committee 20249 NET) 140648, March 27, 2024/7 brought into force from the academic year 2024-25 and admissions were also made against the vacancies for the year 2024-25 while considering the unsuccessful candidates of Ph.D. Admissions 2021-2022 and requested their plea for admission into Ph.D. Program on supernumerary basis.

In view of the above, I am by direction to request the Registrar, Kakatiya University to examine the eligibility of 33 candidates vide references 2nd and 3rd submitted by the University and consider them for admission into Ph.D programme as per the eligibility condition laid down by the University as one time measure.

Yours faithfully,
SECRETARY

విశ్వవిద్యాలయ స్టాండింగ్ కమిటీ ఏర్పాటు చేసి అన్ని సీట్లు కలిపి 70కి పైన రావడంతో తదుపరి చర్యల నిమిత్తం తిరిగి ఉన్నత విద్యా మండలి సంస్థకు లేఖ రాయగా దివి22/03/2025న లేఖ నెంబర్ 1041/2025 అనుసరిస్తూ కేయూ రిజిస్ట్రార్కు ఉత్తర్వులు జారీ చేస్తూ 33 మంది విద్యార్థులకు మాత్రమే పీహెచ్డీ సీట్లు కేటాయించాలని పకడ్బందీగా ఆజ్ఞాపించినప్పటికీ విద్యార్థులకు వ్యతిరేకంగా ఇద్దరు అధ్యాపకులు సీట్ల వెనకాల కుట్రపూరితమైన రాజకీయాలకు పాల్పడుతూ వీసీ రిజిస్ట్రార్లను తప్పుతో పట్టిస్తూ సీట్లు ఇవ్వకుండా అడ్డుపడుతూ ఏడు నెలలుగా విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడిస్తూ చిత్రవధకు గురి చేస్తున్నారు.స్వయంగా రాష్ట్ర విద్యా కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారిని యోగితా రానా పేరు ఉచ్చరిస్తూ ఒక కమిటీని నిర్వహించి కాలయాపన చేస్తూ సరియైన సమాధానం చెప్పకుండా డీన్స్ ఆమోదించిన సీట్లను కేటాయించకుండా ఆమోదించి సంతకాలు చేసిన సమావేశంలోని సభ్యులైన ఆచార్య హనుమంతు,ఆచార్య శ్రీనివాసరావు( లా) తిరిగి వాళ్ళనే ప్రస్తుత కమిటీలో కొనసాగిస్తూ విచారణ పేరుమీద విద్యార్థుల సీట్లకు గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.154 పాలకమండలి సమావేశంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంస్థ 33 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించాలని మంజూరు చేసిన ఉత్తర్వులను ఎందుకు పొందుపరచలేదో కేయూ అధికారులు గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలి.ఇదిలా ఉండగా కేయూలో పరిశోధన చేసుకొనుటకు సీట్లు మాత్రమే కావాలని ప్రాదేయపడుతున్న విద్యార్థులు కేయూ అధికారుల ఉద్యోగ సీట్లను గాని జీతాల్లోని వాటాలుగాని భూములు రాసియ్యమని గాని ఎక్కడ కోరలేదు.గతంలో జరిగిన పీహెచ్డీ ప్రదేశాలలో దేశ స్థాయి మోసాలను తలపిస్తున్నప్పటికిని ఏడు నెలలుగా ఒక్క విద్యార్థి నోరు మెదపకుండా అధికారుల చుట్టూ తిరుగుతూ కాళ్ల వేళ్ళ పడుతూ సహాయం చేయమని ప్రాధేయపడుతున్నారు.గతంలో జరిగిన పీహెచ్డీ ప్రవేశాలలో కమిటీ వేసినట్లయితే నేరాలు ఘోరాలను తలపించే మోసాలు వెలుగులోనికి వచ్చే ఆస్కారం ఉంది.అయినప్పటికీ సీట్లు పొందుకున్న విద్యార్థుల దృష్ట్యా ఎలాంటి పొరపాట్లు చేయకుండా కేవలం వాళ్ళ సీట్ల కోసం ఉన్నత విద్యా మండలి ఉత్తర్వులను డీన్స్ నిర్ణయించిన సీట్లను మాత్రమే అడుగుతుండగా ఎక్కడ లేని రాజకీయాలకు పాల్పడుతూ ఎనలేని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసే అర్హత కలిగిన ఉన్నత విద్యా మండలి సంస్థ,రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలకు విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థలకు నియమ నిబంధనలను కేటాయిస్తుండడమే కాకుండా నియామక ప్రక్రియలను చేపడుతుండడంతోపాటు అకాడమిక్స్ తో కూడిన ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలిస్తూ రాష్ట్ర విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే హక్కులు కలిగి ఉంటుంది.అంత పెద్ద విద్యామండలి సంస్థ పీహెచ్డీ సీట్లు నష్టపోయిన విద్యార్థులకు ఎంట్రన్స్ ఎలిజిబులిటీ క్రెడిటీరియా కింద సీట్లు ఇవ్వాలని ఆర్డర్స్ మంజూరు చేస్తే వాటిని ఈసీ సమావేశంలో పొందుపరచకుండా ఈసీలో తప్పుడు సమాచారం పొందుపరిచి కమిటీ వేయాలని నిర్ధారించి సీట్లు కేటాయించకుండా జాప్యం చేస్తూ స్వయంగా పాలకమండలి సమావేశానికి చైర్మన్ హోదాలో వీసి,సెక్రటరీ హోదాలో రిజిస్ట్రార్ లిఖితపూర్వకంగా సంతకాలు చేసి సీట్లు కేటాయించాలని నిర్ధారించిన విధానానికి విరుద్ధంగా పాలకమండలి సభ్యునితో కమిటీ వేయించి నిజమైన ఆధారాలను పక్కన పెడుతూ విద్యార్థుల వివరాల సేకరణ కొరకు ప్రయత్నాలు చేస్తూ అన్యాయం చేయడం ఎంతవరకు నిజాయితో కేయూ పాలకులు ఆలోచన చేయాలి.గతంలో పీహెచ్డీ ప్రవేశాల మోసాలకు పాల్పడిన రిజిస్ట్రార్లు అధికారులపై చర్యలు ఉండవా విచారణ కమిటీలు ఉండదా అంటూ ఆశవాహక విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు.అక్రమంగా పదోన్నతి పొందిన డాక్టర్ ఇస్తారు విచారణపై నిక్కార్సైన విచారణ కమిటీ వేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

మోసగాళ్లకు కోమ్ముకాస్తున్నదెవరు త్వరలో....

## ప్రజలకు భయం పోయి.. జగన్‌కు పట్టుకుంది

**పులివెందులలో ప్రజాస్వామ్యం నిలిచింది**
**దొంగ ఓట్ల జమానా జగన్ హయాంలోనే ప్రారంభం**
**అందుకు అనంత జిల్లాలయే నిదర్శనం**
**మీడియా సమావేశంలో పయ్యావుల కేశవ్**

**అమరావతి,ఆగస్టు 13 (జై భీమ్ న్యూస్) :**

పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు. దొంగఓట్ల గురించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ , మాణిక్యం ఠాగూర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ దొంగఓట్ల వ్యవహారాన్ని ఉరవకొండ నుంచి మొదలుపెట్టిందని గుర్తు చేశారు. తాము ప్రజల్ని నమ్ముకున్నామని, దొంగఓట్లను నమ్ముకోలేదని స్పష్టం చేశారు.ఈ దొంగఓట్ల విషయంలో వైసీపీ వారే.. హాట్ లైన్ ద్వారా రాహుల్ గాంధీకి చెప్పి నేర్పించినట్టు ఉందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏలో బలమైన, నమ్మకమైన భాగస్వామ్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకప్పుడు తమ పార్టీ మెంబరే అని తెలిపారు. మీకు కేసీఆర్ మధ్య సంబంధ బాంధవ్యాలు ఏమైపోయాయని, గిఫ్ట్‌లు రిటర్న్ గిఫ్టులు ఏమైపోయాయని విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. రేపు వచ్చే పులివెందుల ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పలీడర్ అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు- చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శచడం పక్కన పెట్టి వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల బరిలో నిలిచేందుకు అర్హులుగా ఉంటారో లేదో చూసుకోవాలని పయ్యావుల హితవుపలికారు.

## ఎపిలో ఓట్ చోరీ గురించి రాహుల్ మాట్లాడరేం

**రేవంత్ ద్వారా చంద్రబాబుతో టచ్‌లో ఉన్న రాహుల్**
**చంద్రబాబుకు కాంగ్రెస్‌తో అంతర్గత ఒప్పందం**
**వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి**

**అమరావతి,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

ఓట్ చోరీ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూటి ప్రశ్నను సంధించారు. దేశంలో అత్యధికంగా ఓట్ల గోల్‌మాల్ జరిగింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనేనని.. అలాంటిది రాహుల్ గాంధీ ఏపీ గురించి ఎక్కడా ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు.బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పులివెందుల, ఒంటిమిట్ట అక్రమ ఎన్నికలపై వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంలో ఓట్ల దొంగతనం వ్యవహారంపై ఇండియా కూటమికు మద్దతు గురించి జగన్‌కు మీడియా నుంచి ప్రశ్న ఎదురైంది. దానికి ఆయన స్పందిస్తూ.. గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగకముందు.. జరిగిన తర్వాత ఉన్న ప్రకటించిన ఓట్లకు.. లెక్కించిన ఓట్ల సంఖ్యకు సమారు 12.5శాతం వ్యత్యాసం ఉంది. ఆ మొత్తం 48లక్షల ఓట్లు-. అంటే దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో అత్యధికంగా ఓట్ల చోరీ జరిగింది. మరి ఓట్ల చోరీ గురించి అవకతవకలు జరిగాయని అంటున్న రాహుల్ గాంధీ.. దీని గురించి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. ఎందుకంటే.. రేవంత్ ద్వారా చంద్రబాబు కాంగ్రెస్ అధిష్టానంతో టచ్‌లో ఉన్నారు. చంద్రబాబుతో రాహుల్ గాంధీ హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారు. అందుకే చంద్రబాబు గురించి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాకూర్ ఒక్క కామెంట్ కూడా ఎందుకు చేయరు?. ఏపీలో ఎన్నో స్కాంలు జరుగుతున్నాయి. వాటిని కాంగ్రెస్ ఎందుకు ప్రశ్నించదని వైఎస్ జగన్ అన్నారు. ఓట్ల గోల్‌మాల్‌పై మేం గతంలో కోర్టుకు వెళ్లాం. ప్రత్యేకించి ఒంగోలు ఓటింగ్ విషయంలో న్యాయ పోరాటం చేశాం అనే సంగతిని జగన్ గుర్తుచేశారు. అలాగే.. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 2013 నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, నాలుగోసారి అదే స్థానం నుంచి పోటీ- చేసి ఓడిపోయారని, ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్ గురించి ఎందుకు మాట్లాడడం లేదు? అని రాహుల్ గాంధీని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

## గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు

**గుంటూరు,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు రైలు పట్టాల పైకి వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు పిడుగురాళ్ల-బెల్లంకొండ మధ్య వంతెన నంబర్-59 వద్ద చేరిన నీరు ప్రమాద హెచ్చరిక మార్క్‌కు చేరుకుంది. గుంటూరు- తెనాలి మధ్య వంతెన నంబర్-14 వద్ద, వెజెండ్ల-మణిపురం మధ్య వంతెన నంబర్-14 వద్ద కూడా అదే పరిస్థితి నెలకొంది. దీంతో రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని 30 కి.మీ. వేగంతో మాత్రమే వెళ్లాలని రైల్వేశాఖ తన సిబ్బందికి అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సిబ్బంది కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని, నీరు తగ్గిన తర్వాత మళ్లీ సాధారణ వేగం ప్రారంభమవుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

## కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

న్యూఢిల్లీ,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## ఉచిత బస్సులతో మా బతుకులు రోడ్డున పడతాయి

కర్నూలు,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్): ప్రభుత్వ ఉచిత బస్సు నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న తమ బతుకులు రోడ్డున పడతాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రాణాన్ని ఆటో సంఘాల తరఫున స్వాగతిస్తున్నాం. ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదు ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడతాయి ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం ఆటోలు ఎక్కేవారు తక్కువ అయ్యారు ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారు. అప్పు చేసి మరి ఫైనాన్స్ తో ఆటోలను కొనుగోలు చేశామన్నారు. ఉచితం ప్రకటించడం వల్ల మా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వెంటనే మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నాము లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర కింద 15 వేల రూపాయలు భతి చెల్లించాలి. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలు చేయాలి. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.


# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్దతి అమలు**
**యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు**
**ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు**
**యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు**

**సిద్దిపేట,ఆగస్టు 13(జై భీమ్ న్యూస్):**

యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళు ్ళ లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేదు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem






# కూలీని ముందే చూసే అదృష్టం కలిగింది

### అన్ని విభాగాల్లో కూలీ నంబర్ వన్ అని ఉదయనిధి కితాబు


రజనీకాంత్ 'కూలీ' కోసం తలైవా అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. గురువారం నుంచి ఈ చిత్రం థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్–టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు– ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు– నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

### రాజసాబ్ విడుదలపై ప్రభావం

టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు– తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్–థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# కూలీ, వార్-2 లకు పోటీగా ధూమకేతు







### బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ

ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ– పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ– పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు– అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు– మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్త్ –టైమ్ జోడీ కడుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.




# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ–రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ–రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM